# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 11 పేజీలు - 6 గురువారం 05 డిసెంబర్ 2024


## కౌశిక్ రెడ్డిపై పోలీస్ అధికారి ఫిర్యాదు

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 4 :** బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బుధవారం మధ్యాహ్నం విధులను అడ్డగించి.. బెదిరించారని ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కౌశిక్ రెడ్డితో పాటు మరో ఇరవై మందిపై కేసు నమోదైంది. తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. ఆయన వచ్చే సమయానికి సీఐ బయటకు వెళ్తున్నారు. అయితే తన ఫిర్యాదును స్వీకరించిన తర్వాత వెళ్లాలని కౌశిక్ రెడ్డి పట్టుబట్టారు. అయితే తనకు అత్యవసర పని ఉందని, తిరిగి వచ్చాక ఫిర్యాదును స్వీకరిస్తానని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యే విధులకు ఆటంకం కలిగించారని, తమపై ఆగ్రహం వ్యక్తం చేశారని ఇన్స్‌పెక్టర్ తెలిపారు. సీఐ పని మీద వెళ్తుండగా ఆయన కారును బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకొని నినాదాలు చేశారు.



- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా ధ్యేయం
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు
- ఉద్యోగాల ఊసే లేకుండా గత పదేళ్ల కాలంలో పాలన
- యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది
- రాష్ట్రాన్ని నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారు
- వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు
- అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుంది
- ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగాలు
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం
- యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం
- యువ వికాసం సభా వేదికపై సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

**తొలి అక్షరం/పెద్దపల్లి, డిసెంబర్ 4:** తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా యువ వికాసం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ను సభ వద్ద ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, ఏ.ఎల్.ఈ.ఏ.పి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, టామ్ కామ్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా కూడా స్టాల్ ఏర్పాటు చేయగా, ముఖ్య మంత్రి పరిశీలించారు. అలాగే రూ. 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందరో నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో, ఉద్యోగాల ఊసే లేకుండా పరిపాలించిందని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయమని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో తమ ప్రభుత్వంపై ఎన్నో దుష్ప్రచారాలు సాగిస్తున్నారని,

వివరాలు 2లో

## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్



**తొలి అక్షరం/ముంబై, డిసెంబర్ 4:** గత 11 రోజులుగా నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడింది. మహారాష్ట్ర నూతన సీఎంగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం మహాయుతి కూటమి నేతలు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలవనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ గవర్నర్‌ను కలిసి తమ అభ్యర్థనను వినిపించనున్నారు. ప్రభుత్వ ఏర్పాటు విషయంపై గవర్నర్‌కు వివరించనున్నారు. బుధవారం ఉదయం జరిగిన బీజేపీ

వివరాలు 2లో




## వణికిన గద్దెలు

- 7.27 గంటలకు స్వల్పంగా కంపించిన భూమి

**తొలి అక్షరం/ములుగు, డిసెంబర్ 4:** సమ్మక్క-సారక్క గద్దెలు వణికిపోయాయి. బుధవారం ఉదయం మేడారంలో ఆ తల్లులు గద్దెలపై ఉన్న ఇనుప గ్రిల్స్ కూడా ఊగిపోయాయి. ములుగు జిల్లాలో ఇవాళ ఉదయం 7.27 నిమిషాలకు భూమి కంపించిన విషయం తెలిసిందే. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూమి కంపించింది. సారక్క గద్దె వద్ద ఉన్న కెమెరాకు .. భూ ప్రకంపనలు చిక్కాయి. భూమి ప్రకంపించిన సమయంలో గద్దె వద్ద ముగ్గురు ఉన్నారు. ఓ వ్యక్తి గద్దె వద్ద కూర్చుని పూజ చేస్తుండగా, మరో వ్యక్తి అతని సమీపంలో నిలబడ్డారు. ఓ మహిళ కూడా ఆ గద్దె వద్దే ఉన్నది. భూమి కంపిస్తున్న సమయంలో.. ఆ ముగ్గురూ కొంత ఆందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో వాళ్లకు అర్థం కాలేదు. కొద్ది సేపు అటూ ఇటూ చూశారు. తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో.. గద్దెల చుట్టు ఉన్న గ్రిల్స్ ఊగినట్లు సీసీకెమెరాల ద్వారా స్పష్టమైంది. కెమెరాలు వణికిపోవడంతో.. అక్కడ భూమి కంపించినట్లు అర్థమైంది.

## మా కార్యకర్తలు, నాయకులు పోరాటం స్ఫూర్తిదాయకం

- ప్రజా సమస్యల పరిష్కారంలో సింహాల్లా పోరాటం : కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 4 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల పోరాటం స్ఫూర్తిదాయకంగా ఉందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కార్యక్షేత్రంలో ప్రతి రోజు కాంగ్రెస్ ప్రభుత్వంతో తలపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న మా పార్టీ

వివరాలు 2లో

## పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులు..


- భూ కేటాయింపులపై న్యాయస్థానంలో విచారణ



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 4 :** బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పార్టీ కార్యాలయాలకు చౌకగా భూములు ఇచ్చారంటూ దాఖలైన పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. హైదరాబాద్‌తోపాటు మిగతా జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కోసం చౌకగా భూములు అమ్మకాలు దక్కించుకున్నారని పిటిషనర్ ప్రస్తావించారు. 500 కోట్లు విలువైన భూమిని కేవలం 5 కోట్లుకు కేటాయించారని వాదించారు. గజం 100 రూపాయలకే కేటాయింపు జరిగినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అధికారులు, జర్నలిస్టులకు భూ కేటాయింపులపై గత నెల 25న ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పుని ఈ సందర్భంగా ప్రస్తావించారు. రెండేళ్లగా ఈ అంశంపై ప్రతివాది మాజీ సీఎం కేసీఆర్ కౌంటర్ దాఖలు చేయలేదని పేర్కొన్నారు. దీనిపై మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ 3 వారాలకు వాయిదా వేసింది హైకోర్టు.

## ఎపి, తెలంగాణలో భూకంపం

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 4 :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో భూమి కంపించింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలతో పాటు ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో స్వల్ప భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ములుగులో రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 5.3గా ఉందని భూపరిశోధన అధికారులు వెల్లడించారు. భూకంప కేంద్ర మేడారంలో ఉందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, జగ్గయ్యపేటతో సహా పలు ప్రాంతాలలో భూమి కంపించడంతో జనాలు భయంతో వణికిపోయి బయటకు పరుగులు తీశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, చర్ల, చింతకాని, నాగులవంచ ప్రాంతాల్లో భూమి మూడు సెకన్ల పాటు కంపించింది. రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్‌మెట్, వనస్థలిపురం, హయత్‌నగర్‌లో పాటు పలు ప్రాంతాలో భూమి ప్రకంపనలు చోటుచేసుకున్నాయని ప్రజలు తెలిపారు. భూమి కంపించడంతో అపార్ట్‌మెంట్ల నుంచి జనం బయటకు పరుగులు తీశారు.






## పురుగుల అన్నం విజయమా?... విద్యార్థుల చావులు ఉత్సవమా? : బండి

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 4 :** కాంగ్రెస్ పార్టీ దృష్టిలో పిల్లలకు పురుగుల అన్నం పెట్టడం ఒక విజయమని, విద్యార్థుల చావులు కాంగ్రెసోళ్లకు ఉత్సవమా? కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. యువతకు ఉద్యోగాలివ్వకపోవడం విజయమా?... వారికి సంకెళ్లేయడం ఉత్సవమా? అని ప్రశ్నించారు. రైతులను మోసం చేయడం విజయమా?... వారికి ఉరితాళ్లేయడం ఉత్సవమా? అని బండి నిలదీశారు. ఆడబిడ్డలకు ఆగం చేయడం విజయమా?... వారి కన్నీళ్లతో ఉత్సవం చేయడం గెలుపా? అని అడిగారు. ఇళ్లు ఇస్తామని మోసం చేయడం విజయమా?... ఉన్న ఇళ్లు కూల్చడం ఉత్సవమా? అని చురకలంటించారు. రుణమాఫీ చేస్తామని మాట తప్పడం విజయమా?... అప్పులకు నోటీసులివ్వడం ఉత్సవమా? అని మండిపడ్డారు. ఏడాది అరాచక పాలనే కాంగ్రెస్ విజయమా?... ప్రజల చావులు, గోసలే ఉత్సవమా? అని ధ్వజమెత్తారు. ఇవి విజయోత్సవాలు కాదు వికృత ఉత్సవాలు అని బండి ఘాటు విమర్శలు గుప్పించారు.

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్..



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 4 :** తెలంగాణలో గూగుల్ భారీగా పెట్టుబడుల పెట్టేందుకు సిద్ధమైంది. ఈక్రమంలోనే బుధవారం రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ మధ్య ఒప్పందం కుదిరింది. సైబర్ సెక్యూరిటీకి హైదరాబాద్‌ను ప్రపంచ రాజధానిగా స్థాపించడానికి గూగుల్ సన్నద్ధమైంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనుంది గూగుల్.తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన గూగుల్ ప్రతినిధులు.. ఈ సెంటర్ ఏర్పాటుపై చర్చలు జరిపారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, ఆగస్టు 2024లో గూగుల్ హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లిన సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు జరిపారు. గూగుల్ మేనేజ్‌మెంట్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేలా రేవంత్ సర్కార్ ఒప్పించింది. దీంతో ఆసియా పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత హైదరాబాద్‌లోనే గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు కానుంది.

## రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 4 :** రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న బుర్రా వెంకటేశం వీఆర్ఎస్ తీసుకోవడంతో ఖాళీ ఆయన స్థానంలో దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా దాన కిశోర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## క్వాష్ పిటిషన్‌కు దాఖలు చేసిన హరీశ్‌రావు

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 4 :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు పిటిషన్‌లో పేర్కొన్నారు. పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హరీశ్‌రావుపై కేసు నమోదైన సంగతి తెలిసిందే.

## నరేందర్‌రెడ్డి క్వాష్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 4 :** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. లగచర్ల దాడి ఘటనలో ఏ1గా ఉన్న పట్నం నరేందర్ రెడ్డి.. కొడంగల్ కోర్టు రిమాండ్ విధించడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో ఇటీవల పిటిషన్ వేశారు. లగచర్ల ఘటనలో తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరారు. పట్నం నరేందర్ రెడ్డి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు దాన్ని తిరస్కరించింది. బెయిల్ పిటిషన్‌పై కింది కోర్టు విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్

(మొదటి పేజీ తరువాయి)

కోర్ కమిటీ సమావేశంలో.. సీఎంగా ఫడ్నవీస్ పేరును ప్రతిపాదించగా.. ఏకగ్రీవంగా ఆమోదించారు. రేపు (డిసెంబర్ 5న) ముంబై ఆజాద్ మైదాన్‌లో ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. సీఎంతోపాటు ఇద్దరు ఉపముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం ఉంటుందని స్పష్టం చేశాయి. అజిత్ పవార్‌తోపాటు ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. షిండేకు మరిన్ని కీలక పదవులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇక ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం వాటికి సమాధానమన్నారు. ఈ కార్యక్రమంలోనే గ్రూప్-4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు యువ వికాసం సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని? అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు. చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్?రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించారు. సీఎం వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ లు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు రాష్ట్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలను బ్రతకనిద్దాం...చదవనిద్దాం

- జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ పిలుపు
- జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలోబేటి బచావో" "బేటి పడావో"అవగాహన కార్యక్రమం
- కెరీయర్ గైడెన్స్ పోస్టర్‌ను విడుదల






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్4:** బాలికలను బ్రతకనిద్దాం, చదవనిద్దాం అనే నినాదంతో పిలుపు నిచ్చిన జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ బుధవారం కొత్తగూడ మండలంలోని పోలారం గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో" "బేటి పడావో"అవగాహన కార్యక్రమం నిర్వహించి కెరీయర్ గైడెన్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ మాట్లాడుతూ...బాలికలకు రక్షణ కల్పిద్దాం.. వారి బంగారు భవితకు పునాది వేద్దాం అంటూ ఆడపిల్లలను రక్షించడం, చదివించడం వల్ల సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఆడ, మగ అనే తేడాలు పిలిచే పిలుపులో ఉండాలి తప్ప చూపించే ప్రేమలో ఉండకూడదన్నారు. ఈ జాఢ్యాన్ని రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలన్నారు. అమ్మాయిలు ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని, బాగా చదువుకొని ఉన్నతస్థాయిలో ఉండాలని బాల్య వివాహాలు గురుంచి హెల్ప్ లైన్ నంబర్స్‌తో 1098,181,100, 1930 నెంబర్ల పై అవగాహనా కల్పించారు. తాత్కాలిక ప్రిన్సిపల్ లలిత, పాఠశాల యాజమాన్యం, విధ్యార్థులు మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది సౌజన్య, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాలకు మిగిలిన 57 ఎస్సీ ఉప కులాల వారికి 8 శాతం రిజర్వేషన్ కలిపించాలి

- టిఎస్బిబిజే ఎస్సీ ఫెడరేషన్ అధ్యక్షులు,అడ్వకేట్ చిత్తారి అనంతయ్య



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్4:** జనాభా రీత్యా మూడవ స్థానంలో ఉన్న బేడ బుడగ జంగాలకు మిగిలిన 57 ఎస్సీ ఉప కులాల వారికి 8 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని టిఎస్బిబిజే ఎస్సీ ఫెడరేషన్ అధ్యక్షులు,అడ్వకేట్ చిత్తారి అనంతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల్లో ఉప వర్గీకరణపై అధ్యాయనము కోసము ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోబహిరంగ విచారణ జరిపిన డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ కి సంగారెడ్డి కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం ఫెడరేషన్ ద్వారా మేమురండం సమర్పించడం అందజేశారు. ఈ సందర్భంగా టిఎస్బిబిజే ఎస్సీ ఫెడరేషన్ అధ్యక్షులు,అడ్వకేట్ చిత్తారి అనంతయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ కులాల్లో జనాభాపరంగా దాదాపు 8 లక్షలకు పైగా అన్ని జిల్లాల్లో విస్తరించి మూడో స్థానంలో బేడ బుడగ జంగాలు ఉన్నారని అన్నారు. ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేక అట్టడుగున విద్యా,ఉద్యోగము మొదలైన అన్ని రంగాలలో ఎంతో వెనుకబడి ఉన్నారన్నారు. ఇంతవరకు రాజకీయంగా చట్టసభల్లో అవకాశమే లేక,ఇంటి స్థలాలు ఏమాత్రం వ్యవసాయ భూమి లేక నిరుపేదలుగా మిగిలి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోలేని స్థితిలో కూడా లేరానరు. గత ప్రభుత్వాలు తమ ఓట్లు వేయించుకొని మా అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. తమ స్థితిగతులను వివరిస్తూ ఎన్నో అభ్యర్థన పత్రాలు ఇచ్చిన తమ విన్నపాలని భూట్టా దాఖల్ అయినయనీ పేర్కొన్నారు. ఆర్థికంగా, సామాజికముగా ఎంతో వెనుకబడిన బేడ బుడగ జంగాల కులాన్ని,అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన మాదిగ,మాల కులాల గ్రూపుల్లో చేర్చకుండా ఎంతో ప్రతిష్టాత్మకంగా షెడ్యూల్ కులాల వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చేస్తున్న ఈ సమయంలో తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తారి అనంతయ్య,కడమంచి ముత్తయ్య,చిత్తారి యాదగిరి,సదుల విట్టల్, సదల లక్ష్మణ్, బాజే సాయిలు,విభూధి హనుమాన్లు, కడమంచి రవి,నాగరాజు,కడమంచి సాయిలు,పస్తం రాములు మొదలగువారు కలవడం జరిగినది. అందుకు వారు సానుకూలంగా స్పందించి కులాల జనాభా లెక్కలు ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమంలో మీ కులాన్ని అట్టి కులాల లెక్కల వాటిల్లో నమోదు చేసుకోవాలని సూచించినారు. అదేవిధంగా అట్టడుగున ఉన్న ఎస్సీ బేడ బుడగ జంగము, ఉప కులాలకు తప్పకుండా విచారణ కమిషన్ న్యాయము చేసి తగిన చర్య గైకొనగలదని హామీ ఇవ్వడం జరిగినది.

# విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుంది
- నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ల ఏర్పాటు
- గ్రామస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించాలి
- రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),డిసెంబర్4:** తొర్రూర్ మండల కేంద్రంలోని మిషిన్ భగీరథ గెస్ట్ హౌస్ లో పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాల సమస్యలపై విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు దృష్టి పెట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలో గల మిషన్ భగీరథ గెస్ట్ హౌస్ లో విద్యుత్ శాఖ తొర్రూరు డిఈ మధుసూదన్, ఏడిఈ చలపతిరావు తో పాటు విద్యుత్ శాఖ అధికారులతో లిఎమ్మెల్యే యశస్విని రెడ్డి. సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్తు సమస్యలను ఎంమ్మెల్యే గారు అడిగి తెలుసుకున్నారు గ్రామాల వారీగా విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..గ్రామాల్లో నెల కొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. లూజ్ లైన్ల సమస్య తీవ్రంగా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. లూజ్ లైన్ సమస్యలు పరిష్కరించి మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ప్రాణహాని జరుగుతుందని సమీక్షలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయిలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అంది ంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టిందన్నారు. గ్రామస్థాయిలో విద్యుత్ అధికారులు రైతులతో కలిసి సమస్యను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రైతులకు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరి ంచారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించి, రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ శాఖ సమీక్షలో పెద్దవంగర ఏఈ రాంబాబు, చిన్నబజారు ఏఈ మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమ్యా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, నెహ్రూ నాయక్, విజయపాల్ రెడ్డి, గోపాల్, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్లు, వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



# మా కార్యకర్తలు, నాయకులు పోరాటం స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి)

నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరో నాలుగేండ్లు ఈ పోరాటాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కొన్ని అబద్దాలు పదేపదే వల్లె వేస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక అబద్దాన్ని వందసార్లు చెప్తే నిజమైపోతదనే నానుడి ఏదైతో ఉందో దాన్ని అనుసరించుకుని ఇవాళ జోసెఫ్ గోబెల్స్‌ను ఆదర్శంగా తీసుకుని ఈ సీఎం, మంత్రివర్గం ప్రయత్నం చేస్తోంది. ప్రజలు, మీడియా దృష్టికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల గురించి తెలియజేయాలని ఈ సమావేశం నిర్వహించాం అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నిన్నటికి సంవత్సరం అయింది. బాక్సింగ్ క్రీడలో ఒక సామెత ఉంటది.. ఎంత గట్టిగా పంచ్ విసరగలిగామన్నది కాదు.. ఎంత గట్టిగా పంచ్‌ను విసిరినా తట్టుకుని తిరిగి నిలబడాలన్నది ముఖ్యం. ఇది క్రీడాకారుడికి పరీక్ష. ఆ విధంగా ఈ ఏడాది కాలంలో బీఆర్ఎస్ అనేక ఆటుపోట్లు ఎదుర్కొంది. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైన, కేసీఆర్‌కు గాయమైనా.. కవితను అరెస్టు చేసి ఐదున్నర నెలలు జైల్లో పెట్టినా, పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించని ఓటమి పాలైనా.. మా పార్టీ జెండా మీద గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినా.. కేసులు పెట్టినా, అవమానాలకు గురి చేసినా తట్టుకుని నిలబడ్డాం. లగచర్లలో గిరిజన రైతుల పక్షానా నిలబడ్డాం. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పోరుబాట పట్టామని కేటీఆర్ గుర్తు చేశారు. బుధవారం తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారింది. హైడ్రా, మూసీ బాధితులతో పాటు పలువురు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ బాధితులు తమ వేదనను చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉండాలి.. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని వాలంటీర్లుగా పని చేస్తున్న వారికి, సోషల్ మీడియా సైనికులకు, ప్రతి రోజు కాంగ్రెస్‌తో తలపడుతున్న కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న నాయకులకు ధన్యవాదాలు అని కేటీఆర్ తెలిపారు.

# కేసముద్రంలో భూకంపం భయభ్రాంతు చెందిన ప్రజలు

## - మండలంలో కొందరి ఇండ్ల గోడలు- రేకులకు పగుళ్లు దర్శనమిచ్చాయి




**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 04:** కేసముద్రం మండలం అమీనా పురం గ్రామంలో బుధవారం ఉదయం 7:27 ని లకు 5-6 సెకండ్లు భూమి ఒక విధమైన శబ్దంతో ప్రకంపనాలు చెందింది. ఆ సమయంలో ఇంట్లో నిద్ర లేవని వారు ఎవరు కదిపినట్టుగా అనిపించి హఠాత్తుగా వేశారు. ఇంట్లో వంట చేసేవారు వంట రూములోని సామాన్లు కింద పడడంతో భయంతో ఏమి జరిగింది అని తెలుసుకునే లోపే..... భూకంపం వచ్చిందని తెలిసి భయంతో గుండెలు తడుముకున్నారు. అమీనా పురం గ్రామంలో మాజీ సర్పంచ్ సోమారపు సుక్కమ్మ సాల్లయ్య వాళ్ళ ఇంటి పై సిమెంట్ రేకు బీటలు (క్రాక్ ఇవ్వడం) పడ్డాయి. ఇంటిపై ఏదో పడింది అని భయానికి గురయ్యారు. కొన్ని క్షణాలు మండలాన్ని భూప్రకంపనలు భయభ్రాంతులకు గురిచేసింది కొన్ని క్షణాల ప్రకంపనలకే ఇలా ఉంటే అర నిమిషం పాటు భూకంపం ఉంటే.... పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించడానికి భయంగా ఉందని ప్రజలు వాపుతున్నారు.

# డిఎస్పీ కృష్ణ కిషోర్‌ను కలిసిన సేంట్ మేరీ కరస్పాండెంట్ పసల మరియన్న



**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 04:** కరస్పాండెంట్ పసల మరియన్న, చైర్‌పర్సన్ విజయ, ప్రిన్సిపల్ బంధనాదం క్రాంతి కుమార్ , మరియు అకౌంటెంట్ జీవన్ లు ఇటీవల డిఎస్పీ కృష్ణ కిషోర్ ను మర్యాద పూర్వకంగా కలిసి , కొత్త సాదరంగా స్వాగతం పలికారు. ఈ ముఖ్యమైన సమావేశం DSP కృష్ణ కిషోర్ యొక్క అద్భుతమైన విజయాలను మరియు సమాజానికి అతని నిస్వార్థ సేవకు వారిని హృదయపూర్వక ప్రశంసించారు.సమావేశంలో, డిఎస్పీ కృష్ణ కిషోర్ శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజా భద్రతకు భరోసా మరియు నియోజకవర్గం పరిధిలో సమాజ అభివృద్ధిని పెంపొందించడంలో నిర్విరామ కృషిని అభినందించారు.

# మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సంపేట సురేష్ గౌడ్ గెలుపు



**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 4:** ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో బుదవారం వెలువడిన ఫలితాల్లో దంతాలపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు సంపేట సురేష్ గౌడ్ గెలుపొందినట్లు తెలిపారు.సురేష్ గౌడ్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు,ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆశీస్సులు అందించారని, వారి ఆదేశానుసారం నిబద్ధతతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో వస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా చూస్తూ జిల్లా,మండల నాయకుల సహకారంతో నిరంతరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటు పడుతానని తెలిపారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు.

# రాష్ట్ర మంత్రి తుమ్మల నివాసంలో ఆంధ్రజ్యోతి పత్రిక ఎం డి -వేమూరి రాధాకృష్ణ

**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 4:** ఈరోజు స్థానిక శ్రీ సిటీలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు నివాసంలో తుమ్మల తనయుడు తుమ్మల యుగంధర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆంధ్రజ్యోతి పత్రిక ప్రధాన సంపాదకులు, మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ. ఈ సందర్భంగా సాధు రమేష్ రెడ్డి వేమూరి రాధాకృష్ణ ని సత్కరించటం జరిగింది.



# తొర్రూర్ టౌన్ ఫోటో కన్ని స్వాముల పూజలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- దేవాలయ అభివృద్ధికి సహకరిస్తా
- అయ్యప్ప ఆశీస్సులతో అభివృద్ధికి కృషి
- పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి
- ఘనంగా సాముహిక కన్ని స్వాముల పూజ







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 04:** తొర్రూర్ డివిజన్ కేంద్రం నుండి మహబూబాబాద్ రోడ్ కెవిబి నగర్ లో కొలువై ఉన్న హరిహర క్షేత్రంఅయ్యప్ప స్వామి దేవాలయం లో ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉదయం 9.00 గంటల నుండి కన్ని స్వాముల పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ మహోత్సవం కు స్థానిక ఎమ్మెల్యే ముఖ్యఅతిది గా విచ్చేసి పూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఈ కన్ని స్వాములతో ప్రత్యేక పూజ నిర్వహించడం భక్తి భావాన్ని పెంపోందింప జేయడం అభినందనీయం అన్నారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తానని అయ్యప్ప ఆశీస్సులతో పట్టణ,నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తా నని ప్రజలకు అయ్యప్ప దీవెన లు ఉండాలని స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ గురుస్వామి మాజేటి నరసింహారావు, కేరళ తాంత్రి వర్యులు రంజిత్ పొట్టి లు అయ్యప్ప స్వామి వారికి పంచామృతాలు, వివిధ పళ్ళు గంధం, విభూతి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు మంత్రోక్తంగా, తాంత్రికవిధానం లో, స్వామి వారి చరిత్ర, పడిపూజ పడిపాట భజన పాటలతో ఉత్సాహంగా నిర్వహించారు. సీనియర్ గురుస్వామి మాజేటి నరసింహారావు, మాట్లాడుతూ కన్ని స్వామి అంటే స్వామికి ఎంతో ప్రియం అని మాలిగై పురాత్తమ్మ కు మాట ఇచ్చిన ప్రకారం ఎపుడైతే నా దర్శనం కు మొదటి సారి మాల వేసుకున్న కన్ని స్వామి రాడో ఆ యేడు నిన్ను వివాహం చేసుకుంటా అని మాట ఇచ్చాడని ఇందుకు తార్కనం గా ఆ స్వామి శరంకుత్తి లో కన్ని స్వామి కుచ్చిన బాణంలను చూసి వెనుతిరిగి వెళ్లిపోతడని నాటి నుండి నేటి వరకు ప్రతి యేడు లక్షలాది మంది స్వాములు మాలధారణ చేసుకొని 41రోజులు కఠిన దీక్ష నియమాలు పాటిస్తూ స్వామి అనుగ్రహం కు పాత్రులు అవుతున్నారని అన్నారు. మొదటిసారి అయ్యప్ప మాల ధరించిన కన్ని స్వాములు గురు స్వాములతో పాటు ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య, ఆలయనిర్వహణ కమిటీ బాధ్యులు దారం ప్రసాద్ బిజ్జాల వెంకటరమణ వల్లపు మధు రేగురి శ్రీను,ఇమ్మడి రాంబాబు,తల్లాడ హీరాధర్, దొడ్డ రఘు, కందుకూరు హరి ప్రసాద్, అన్నదాత చీదర మహేష్ నీలిమ, దారం లత సీనియర్ స్వాములు,కాంగ్రెస్ నాయకులు సుంచు సంతోష్, హమ్య నాయక్, విజయ్ పాల్ రెడ్డి, కొనుగంటి కృపాకర్ రాజు, బిజ్జాల అనిల్, చింతల సురేష్ నిమ్మల శేఖర్, బట్టి కమల్ ట్రస్ట్ సభ్యులు, విగ్రహ దాతలు, మెట్టు దాతలు, భక్తులు, సివిల్ స్వాములు,సుమారు వేయి మంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 04:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఎంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 05 మంది లబ్ధిదారులకు మంజూరైన 5,00,580 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు,రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు, నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో




ఖర్చుపెట్టిన సొమ్మును ముఖ్యమంత్రి దయంత హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి చెలిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు



రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# షీటీం, ఏహెచ్‌టీయు,భరోస, సైబర్ క్రైమ్‌లపై అవగాహన సదస్సు

- విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం

**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 04:** కేసముద్రం మండలం కల్వల ఆదర్శ పాఠశాల నందు మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో కేసముద్రం మండలం కల్వల ఆదర్శ పాఠశాల నందు షీ టీం, భరోసా, మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద మాట్లాడుతూ బాలికల భద్రత షీ టీం లక్ష్యం అని తెలిపారు. పాఠశాలలో కానీ, బయట కానీ, ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించి ఇబ్బంది కలిగించిన, లేదా ఇబ్బందికరంగా మాట్లాడిన, తమకు ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు. మహిళలపై కానీ, విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే మా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 నాకు సమాచారం అందించాలని తెలిపినారు.మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు. ప్రయాణాలలో మహిళలు మరియు విద్యార్థినిలు అందరూ తప్పనిసరిగా(T-SAFE) ట్రావెల్ షేఫ్ యాప్ ని ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ఇట్టి యాప్ ని ఉపయోగించడం వలన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ప్రయాణంలో పోలీసు సహాయం తప్పక ఉంటుందని వివరించారు. సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. విద్యార్థినిలపై అసంఘీక కార్యకర్తల పాల్పడితే పోలీసు వ్యవస్థ చూస్తూ ఊరుకోదని అట్టి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎలాంటి సమస్య అయినా బాధితులు డయల్ 100 కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.తమ వ్యక్తిగత సమాచారం గానీ కుటుంబ సభ్యుల సమాచారం గానీ, సామాజిక మాధ్యమాలలో పెట్టకూడదని, వ్యక్తిగత ఫోటోలు డిపిలు పెట్టుకోవద్దు అని చెప్పారు. తమ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరములు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని సూచించారు మొబైల్ యాప్ లలో వచ్చినటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. యాంటీ వుమెన్ ట్రాఫికింగ్





గురించి ఉమెన్ పీసీ సుప్రజ వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నవీన్, అధ్యాపక సిబ్బంది, వీరబాబు, సోమయ్య, చంద్రశేఖర్, రూపులాల్, పిడి లలిత, శ్వేత ప్రవళిక, సురేందర్,షీ టీం సిబ్బంది అరుణ,రమేష్, ఏ హెచ్ టి యు సుప్రజ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా రూపు దిద్దుకుంటున్న డబల్ రోడ్డు

## - ఆర్ అండ్ బి ఏఈ ప్రశాంత్ పర్యవేక్షణలో వేగవంతమైన కేసముద్రం-ఇంటికన్నె డబుల్ రోడ్డు

**తొలి అక్షరం/ కేసముద్రం డిసెంబర్ 04 :** యెంతో కాలంగా ఎదురు చూస్తున్న కేసముద్రం ఇంటికన్నె డబుల్ రోడ్డు పనులు వేగం సంతరించుకున్నాయి. ఏ ఇ ప్రశాంత్ పర్యవేక్షణలో ఈ రోడ్డు పనులు క్వాలిటీ గా వేగంగా జరుగుచున్నాయి. ఇంటికన్నె, కోర్పోలు, వెంకటగిరి ప్రజల కష్టాలు త్వరలో తిరనున్నాయి. ఈ డబుల్ రోడ్డు నెక్కొండా వరకు డాంబర్ వేయటం వల్ల ఇటు వైపు ఉన్న గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి.



# ప్రజా పాలన విజయోత్సవాల లేక ప్రజల ఆర్తనాధాల

**● గత ప్రభుత్వ పథకాలకు టెంకాయలు కొట్టడం కేంద్ర ప్రభుత్వం నిధులకు శంకుస్థాపనలు చేయడం తప్పితే మీరేం చేశారు ● కేంద్ర నిధుల పనులకు ఎంపీని పిలవాలని సోయి కూడా లేదు ● లగచర్ల ఘటన తర్వాత కావాలని ఎంపీడీకే అరుణమ్మను తొక్కేయాలని చూస్తున్నారు ● మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 04:** అమృత్ 2.0 పథకం కింద కేంద్ర ప్రభుత్వం 5385 కోట్ల నిధులు విడుదల చేస్తే అందులో నుండి మన షాద్నగర్ పట్టణానికి 27 కోట్ల రూపాయలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు విడుదల చేస్తే, కేంద్ర ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న డీకే అరుణకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎంపీ పర్మిషన్ లేకుండా, ఆమెను పిలవాలని సోయి లేకుండా ప్రభుత్వం పని చేస్తుందని, గత 10 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా 24 కోట్ల 25 లక్షల రూపాయలు షాద్నగర్ మున్సిపాలిటీకి నిధులు మంజూరయ్యాయని, కేంద్ర ప్రభుత్వ నిధులకు శంకుస్థాపనలు చేయడమే తప్పితే ఒక ఎంపీగా కార్యక్రమాలకు పిలవకపోవడం చాలా శోచనీయమని, దీనిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని, మున్సిపల్ కమిషనర్ పై ప్రివిలేజ్ మోషన్ ద్వారా ముందుకు వెళతామని భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు షాద్నగర్ పట్టణంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి స్వగృహంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లగచర్ల గతంలో భారతీయ జనతా పార్టీ తరఫున ఎంపీగా ఉన్న డీకే అరుణమ్మ గిరిజనుల తరపున తీవ్రమైన పోరాటం చేయడంతో పాలక ప్రభుత్వం వెనుకడుగు వేసిందని, దాని మనసులో ఉంచుకొని ప్రభుత్వం ఆమెను తొక్కేయాలని చూస్తుందని, అభివృద్ధి కార్యక్రమాలలో ఎంపీ ని విస్మరిస్తే ప్రతిఘటన తీవ్రంగా ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తే వాడికి పార్లమెంటు సభ్యులు అనుమతి కచ్చితంగా అవసరం అంటూ, అది ఏ పార్టీ ఎంపీలైనా సరే వారిని అభివృద్ధి పనులు శంకుస్థాపనకు పిలవకపోవడం, వారికి ఆ విషయం గురించి తెలుపకపోవడం చాలా శోచనీయమంటూ దీనికి ప్రతిఘటనలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న ఎంపీ డీకే అరుణ తనంతట తానుగా మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి అడిగితే కేవలం రెండు మూడు లక్షల పనులకు సంబంధించి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పడం రాజకీయంగా ఆమెను బలహీనపరిచి, అనగదొక్కాలని చేస్తున్న ప్రయత్నమే అని అన్నారు.

### ఏం చేశారని ప్రజాపాలన విజయోత్సవాలు

ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కట్టిన సందర్భంగా ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వం ఏర్పాటయి సంవత్సర కాలం గడుస్తున్న ఏం సాధించారని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. మాట్లాడితే పార్టీలకతీతంగా అన్ని కార్యక్రమాలు జరుపుకుంటామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం కాలంగా గత ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు కొబ్బరికాయలు కొట్టడం, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులకు సంబంధించిన పనులకు శంకుస్థాపన చేయడం తప్పితే, ఈ ప్రభుత్వం ద్వారా ఏ ఏ నిధులు విడుదలయ్యాయో, ఏ ఏ కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారో తెలపాలని, కనీసం ఒక తట్టెడు మన్ను కూడా ఇక్కడి నుండి అక్కడికి వేసింది లేదని ఘాటుగా విమర్శించారు. రుణమాఫీ రాలేదు, రైతుబంధు బంద్ అయింది, మహిళలకు ఇస్తానన్న 2500కు దిక్కే లేదు, గ్యాస్ సిలిండర్లకు 500 తగ్గింపు లేదు, ఉచిత కరెంటు మాటే లేదు, ఇప్పటికే కేశంపేట మండలంలో కెనరా బ్యాంకుకు సంబంధించి 1100 మందికి రుణమాఫీ కాలేదని, స్థలం ఉంటే గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామన్న మీరు, ఏ ఒక్క గృహ నిర్మాణానికి ఇప్పటికి ఒక రూపాయి కూడా ఇవ్వలేదంటూ, ఇలా మీరు ఇచ్చిన హామీలన్ని ఏమయ్యాయని ప్రశ్నించారు. 7 లక్షల కోట్ల రూపాయలకు మిత్తి కడుతున్నామని గత ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు కానీ, ఎలక్షన్లప్పుడు మీరు హామీలు ఇచ్చినప్పుడు ఈ విషయం తెలియదా అంటూ ఎద్దేవా చేశారు. ప్రజా పాలన విజయోత్సవాలంటూ డప్పులు కొట్టుకోవడం తప్పితే సంవత్సర కాలంలో మీరు రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు.

### రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో భాజపా సహకారం ఎప్పటికీ ఉంటుంది: ఈ తప్పిదానికి కారణం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక విషయంపై సరైన అవగాహనకు వచ్చి, రైల్వే బ్రిడ్జి నిర్మాణం పై ఒక డిజైన్ ను ఏర్పాటు చేసి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సగం సగం నిధులు విడుదల చేయాలని ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఏర్పాటు కాగానే డిజైన్ ఎందుకు మార్చారో, పనులు ఎందుకు ఆపారో అది ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మాత్రమే తెలియాలని అన్నారు. రాష్ట్ర మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వీర్లపల్లి శంకర్లు రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి అన్ని కోట్లు శాంక్షన్ చేస్తాం ఎన్ని కోట్లు శాంక్షన్ చేస్తాం అని చెప్పి ప్రజలను మభ్యపెట్టి రైల్వే బ్రిడ్జి నిర్మాణం కాకుండా చేశారని దానికి పూర్తి బాధ్యత వారిదేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర ఖర్చు పెట్టే ప్రతి పైసా కి కాగ్ సంస్థ వద్ద రిపోర్ట్ ఉంటుందని, ఇష్టం వచ్చినట్లు డిజైన్లు మారిస్తే ఇలా అంటూ, డిజైన్ల మార్పు విషయంపై కేంద్ర ప్రభుత్వాన్ని కచ్చితంగా సంప్రదించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, చెట్ల వెంకటేష్, మల్చలం మురళి, మోహన్ నాయక్, వంశీ కృష్ణ, మఠం ఋషికేష్, సుధాకర్, ఇస్నాతి శ్రీనివాస్, మహేష్, గణేష్, మల్లారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

## అప్రమత్తతో సైబర్ నేరాల కట్టడి..!!: ఎస్సై చిర్ర రమేష్ బాబు..



**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 04:** అప్రమత్తత, అవగాహన తో సైబర్ నేరాలను కట్టడి చేయవచ్చునని ఎస్ఐ చిర్ర రమేష్ బాబు సూచించారు. బుధవారం నెల్లికుదురు సెంటర్లో సైబర్, జాగృతిదివాస్ లో భాగంగా కరపత్రాలతో అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ అపరిచితులకు బ్యాంకు ఖాతా వివరాలు, ఓటిపి నంబర్లు చెప్పకూడదని, సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు అక్రమ వ్యాపారాల నిర్మూలనపై యువత ప్రజల్లో చైతన్యం, అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ఇటీవల సైబర్ నేరాలకు అధికంగా గురవుతున్న నేపథ్యంలో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ రవీందర్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు పలు సూచనలు



**తొలి అక్షరం/కురవి డిసెంబర్ 4:** మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కురవిలో నిర్వహిస్తున్న మహిళల కబడ్డీ క్యాంపును సందర్శించి క్రీడాకారులకు పలు సూచనలు చేసి పరిచయం చేసుకున్న కురవి ఎస్సై గంఢ్రాతి సతీష్, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్. కబడ్డీ అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు మద్ది వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి సంద వీరన్న, గౌరవ సలహాదారులు ఇస్లావత్ లచ్చిరామ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు గందసిరి శ్రీనివాస్, కురవి మాజీ ఉపసర్పంచ్ సంగెం భరత్, డాక్టర్ ఆర్ శ్రీనివాస్, దుద్దేల వినోద్, గందసిరి జ్యోతిబాసు, వినయ్, కోచ్ చాంప్లానాయక్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ హిందువుల రక్షణకై సంఘీబావ ర్యాలీ

**● పెవిలియన్ గ్రౌండ్ నుండి సర్దార్ పటేల్ స్టేడియం వరకు హిందూ ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన**





**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 4:** ఇటీవలే బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు అత్యాచారాలు , హింసాత్మక ఘటనలు ప్రతిరోజూ జరుగుతున్నాయి . గత 50 సంవత్సరాలుగా బంగ్లాదేశ్ లో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని మతాల ప్రజలకు సేవలందిస్తున్న ఇస్కాన్ దేవాలయాలపై , హిందువులపై దారుణ మారణ కాండను చేస్తూ ఇస్కాన్ స్వామీజీని అరెస్టు చేసి జైలుకు పంపారు. బంగ్లాదేశ్ లోని హిందువులకు సంఘీభావం తెలుపుతూ వారి రక్షణ కోసం, హిందూ ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, ర్యాలీని పెవిలియన్ గ్రౌండ్ నుండి సర్దార్ పటేల్ స్టేడియం వరకు నిర్వహించారు. బంగ్లాదేశ్ లోని హిందువులను రక్షించాలని ఖమ్మం లోని హిందూ సంఘాలు విజ్ఞప్తి చేయడం జరిగింది . ఇట్టి నిరసన ప్రదర్శన లో కాటేపల్లి లక్ష్మి నారాయణ , బోనాల రామకృష్ణ , కీసర జయపాల్ రెడ్డి , తాంద్ర వినోద్ రావు , శీలం పాపారావు , నేరెళ్ళ శ్రీనివాస్ , సురేఖ , రాజ్యలక్ష్మి, పోతుల చంద్రశేఖర్ , సందీప్ , మోహన్ కృష్ణ మరియు ఇస్కాన్ ప్రతినిధులు , శ్రీ జీవదాసజీ వికాస తరంగిణి ప్రతినిధులు, ధార్మిక, ఆధ్యాత్మిక, భజన సంఘాల ప్రతినిధులు, అన్ని హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు .

## లంబాడ హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నికలు



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 04:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ నియోజకవర్గం లో లంబాడ హక్కుల పోరాట సమితి. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబాల్ నాయక్ పిలుపుమేరకు షాద్ నగర్ నియోజకవర్గం లో ఉన్నటువంటి అన్ని మండలాల నూతన కమిటీలు ఎన్నిక చేయడం జరిగింది.అనంతరం లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లెడు చౌదరిగూడ మండల కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా, సభావాత్ రామ్ చరణ్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా, ఆకాష్ నాయక్ నియామకం ఉపాధ్యక్షులుగా, మూడవ రవీందర్ నాయక్, పాత్లావత్ రమేష్ నాయక్, పాత్లావత్ సురేష్ నాయక్, సహాయ కార్యదర్శిగా, లావుడ్యా రాజు నాయక్, పాత్లావత్ చందు నాయక్, పాత్లావత్ వినోద్ నాయక్,సభవత్ రాజు నాయక్, కోశాధికారి గా లావుడ్యా మాన్య నాయక్ కార్యవర్గ సభ్యులుగా, నేనావత్ హనుమంతు నాయక్,మూడవత్ పాండు నాయక్, మూడవత్ సేవ్య నాయక్, మూడవ గోపాల్ నాయక్, విస్లావత్ రాందాస్ నాయక్, పాత్లావత్ పాండు నాయక్, కెతావత్ రెడ్డి నాయక్, రవి నాయక్, ప్రకాష్ నాయక్, పాలిత్య ప్రకాష్ నాయక్ సభావాత్ గోవింద్ నాయక్, జరుపల రవి నాయక్, సలహాదారులు,నేనావత్ గోపాల్ నాయక్, సభావత్ విట్టల్ నాయక్, పాల్య చందు నాయక్, జరుపల రమేష్ నాయక్, పాత్లావత్ మోహన్ నాయక్ (లాలు ), మూడవత్ గోవింద నాయక్, పాత్లావత్ రవీందర్ నాయక్, మోతిలాల్ నాయక్, విస్లావత్ వెంకటేష్ నాయక్, రాష్ట్ర నాయకులు, మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదిందించిన సంగని సూరయ్య



**తొలిఅక్షరం/నెక్కొండ , డిసెంబర్ 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చంద్రుగొండ గ్రామ గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కి శివకృష్ణ –కళ్యాణి ల నూతన దంపతుల వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన నెక్కొండ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, వెంట మండల నాయకులు బక్కి కుమారస్వామి,మాతంగి రాజు,నాయకులు సంగని నరేష్, బక్కి సాంబ శివరాజ్, బక్కి స్వామి,చిలువేరు సాంబయ్య, ప్రశాంత్, బక్కి సతీష్,పశుల లచ్చయ్య, చిలువేరు శ్రీకాంత్, నవీన్ బక్కి సతీష్, బక్కి నర్సింగం తదితరులు ఉన్నారు.

## మండల కేంద్రంలోని హైస్కూల్లో ఉచితంగా స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు వంగర లక్ష్మణ్ బాల్యమిత్రులు జుత్తి కిరణ్ ప్రసాద్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుతు న్న 145 మంది విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ గతంలో కూడా ఈ విధంగానే పాఠశాలకి విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జీలను కూడా ఉచితంగా అందజేయడం జరిగింది అదేవిధంగా హై స్కూల్ విద్యార్థులతో పాటు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూడా ఉచితంగా స్టేషనరీ మెటీరియల్స్ అందజేయడం ఆనందదాయకమని అన్నారు.అదేవిధంగా ఈ సమావేశంలో మండల విద్యాధికారి రత్నమాల పాల్గొని మాట్లాడుతూ లక్ష్మణ్ మిత్రుడు ఈ విధంగా ఉచితంగా స్పోర్ట్స్ మెటీరియల్ అందించడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవాటుతోందని, దీంతో పాటు చదువు పట్ల శ్రద్ధ వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శ్రీదేవి, వినయ్ కుమార్, ఇమాన్యుల్, నర్సయ్య, వెంకటేశ్వర్లు, సురేందర్ రెడ్డి,కుబ్ర,సుల్తానా, విజయలక్ష్మి,సుధాకర్ ఉమా, ఐలయ్య,జూనియర్ అసిస్టెంట్ అమ్ముల్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్,ప్రశాంత్, రంజిత్ కుమార్, భారతి,మాలతి, రాజేందర్,బిక్షపతి,బద్రు ,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



## నెక్కొండ మండల యువజన కాంగ్రెస్ నాయకుడిగా సింగం



**తొలిఅక్షరం/నెక్కొండ , డిసెంబర్ 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడుగా ఎన్నికైన సింగం ప్రశాంత్ అంచలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా చక్కటి గౌరవ గుర్తింపు పలుకుబడి కలిగిన నాయకుడిగా ఎదుగుతున్న మీకు నా యొక్క హృదయపుర్వక హార్థిక శుభకాంక్షలు, కాంగ్రెస్ పార్టీ కి అనుకూలమైన పోస్టలకు తెరాస పార్టీ కి వ్యతిరేక పోస్టులు బర్త్ డే శుభాకంక్షలు పార్టీ ప్రోగ్రాం లు ధర్నాలకు, ఇన్ని రోజులు ప్రాధాన్యత ఇచ్చిన, ఇక నుండి ఎమ్మార్వో ఆఫీస్,ఎంపీడీవో ఆఫీస్ ఈజిఎస్ ఆఫీస్, వెలుగు ఆఫీస్,పోస్ట్ ఆఫీస్,పోలీస్ స్టేషన్ కరెంట్ ఆఫీస్,హౌసింగ్ ఆఫీస్ ఆర్డబ్ల్యూఎస్ ఆఫీస్, పిఆర్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటూ, పేద బడుగు బలహీన వర్గాల యువతకు, ప్రజలకు యువజన కాంగ్రెస్ మిత్రులు సింగం ప్రశాంత్ ని సంప్రదిస్తే సమస్య పరిష్కారం అయ్యే విధంగా ముందు ముందు నడుచుకోవాలని మిమల్ని నమ్ముకున్న యువజన కాంగ్రెస్ మిత్రులను నడిపియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. కొందరు అధికారం వచ్చాక గతం మర్చిపోతున్నరు మందుకు,విందు కి బానిస అయితున్నారు,నెక్కొండ కి భవిష్యత్తు నాయకునిగా అయ్యే విదంగా శ్రమించాలనీ ఎన్నిక కు సహకరించిన నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టీ పీ సీ సీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కీ అశోక్ ల కు మరొక్క సారి హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు.

## యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నకిరేకంటి భాస్కర్

**తొలి అక్షరం/మిర్యాలగూడ డిసెంబర్ 4:** మిర్యాలగూడ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నకిరేకంటి భాస్కర్ ఎన్నిక కావడం జరిగింది. ఈ ఎన్నికలో నాకు సపోర్ట్ గా నిలిచి నన్ను గెలిపించిన యువజన కాంగ్రెస్ నాయకులకి, నా గెలుపు కోసం నిరంతరం నాకు సహకరించిన నల్లగొండ యంపి కుందూరు రఘువీర్ కి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి, యన్ ఐ యస్ యు బృందానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకి, మరియు నా మిత్రులకి, శ్రేయోభిలాషులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను



# ప్రపంచంలోనే అతి ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ శిఖరం అధిరోహించుటకు గాను ఆర్థిక సహాయం అందించండి

● పర్వతారోహకుడు -బి. మోతీ కుమార్



**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో డిసెంబర్ 4:** జిల్లా కేంద్రం లోని స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలానికి చెందిన బర్మావత్ మోతీకుమార్ మాట్లాడుతూ.. నేను ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడానికి నాకు వచ్చిన అవకాశమును సద్వినియోగం చేసుకొనుటకు నాకు తగిన ఆర్థిక సహాయం అదించగలరని పత్రికా ముఖంగా కోరారు. ఇప్పటి వరకు ప్రపంచంలో అతి ఎత్తైన ధక్షిణ ఆఫ్రికా దేశంలోని "మౌంట్ కిలిమంజారో" మరియు రష్యా ఖండంలోని " మౌంట్ ఎల్ బ్రూజ్, -40 డిగ్రీలు" అను రెండు పర్వతాలు అధిరోహించి యున్నానని మరలా ఇప్పుడు మన భారత దేశం తరుపున నేపాల్లోగల ప్రపంచంలోనే ఎత్తైన పర్వతాలలో ఒకటి అయిన "మౌంట్ ఎవరెస్ట్" పర్వతాన్ని అధిరోహించడానికి ప్రయత్నాలు చేస్తున్నాను అని అన్నారు. ఇన్ని పర్వతాలు అధిరోహించిన నాకు ఏవిధమైన ఆర్థిక వనరులు కలిగి ఉండలేదని మరియు నాకు, నా తల్లి దండ్రులకు నివాసం ఉండుటకు నివాస స్థలం కూడా లేదని, మా తల్లిదండ్రులు కూలీనాలీ పనులకు వెళ్ళితేగాని మా కుంటుంబం గడవని పరిస్థితి అని తెలియజేశాడు. కావున నా యందు దయవుంచి దాతలు పెద్ద మనసుతో సహాయం అందించవలసిందిగా వేడుకున్నాడు. ఫోన్ పే నెంబర్ 9346433658.

# ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాల నిర్వహించాలి

● మహాసభల ముగింపు సభలో వీరయ్య




**తొలి అక్షరం/మిర్యాలగూడ డిసెంబర్ 4:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య కోరారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో జరిగిన సిపిఎం 21వ జిల్లా మహాసభలు ముగింపు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయా ప్రయోజనాలకు పాకులాడుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నాడని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు మూసి, హైడ్రా తెర పైకి తీసుకొచ్చారని విమర్శించారు. ప్రభుత్వాల విధానాలను ఎండగట్టేందుకు క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. ఉద్యమాలతోనే పార్టీ నిర్మాణం బలోపేతం అవుతుందని చెప్పారు. ప్రజల ప్రతి సమస్యపై పార్టీ స్పందిస్తుందని ఆ విధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యకర్తలు నిబద్ధతతో పని చేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. అనంతరం 41 మంది తో కమిటీ ని నియమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, పోతేనేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, కందల ప్రమీల, డబ్బికార్ మల్లేష్, సయ్యద్ హాషం, బండ శ్రీశేలం, పాలడగు నాగార్జున, ప్రభావతి, లక్ష్మీ నారాయణ, కూన్ రెడ్డి నాగిరెడ్డి,నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, బందనకంటి ద్రోణాచారి తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితుల ఆనందకేళి..!!

● అభయలక్ష్మిని ఆశీర్వదించిన చిన్ననాటి స్నేహుతులు.. ● స్నేహితులు సమక్షంలో పుట్టినరోజు జరుపుకున్న చిన్ననాటి స్నేహితుడు కృష్ణ ప్రసాద్..

**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 4:** చిన్ననాటి స్నేహితులు ఒక్కదగ్గర కలుసుకోవడంలో ఆనందమే వెరబ్బా.. వివరాల్లోకి వెళ్లితే నెల్లికుదుర్ మండలం కేంద్రంలో సుధాగాని ఉపేందర్ రేణుక కూతురు అభయ లక్ష్మి ఓణీ ధారణ వేడుక సంధర్భంగా ఉపేందర్ చిన్ననాటి స్నేహితులు చిన్నారి ని నిండు నూరేళ్ళ ఉండాలని అక్షింతలు వేసి అభయ లక్ష్మి ని ఆశీర్వదించారు.అదేవిధంగా చిన్ననాటి స్నేహితుడైన కృష్ణ ప్రసాద్ 44 వ జన్మదిన సందర్భంగా స్నేహితులతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది.ఇలాంటి పుట్టినరోజు లు ఎన్నో జరుపుకోవాలని స్నేహితులు కృష్ణ ప్రసాద్ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు రత్నపురం యాకయ్య, బి.యాకయ్య,జె. యాకయ్య, యాసం రమేష్, పెరుమాండ్ల రమేష్, బి. రాజేష్,నరేందర్ రెడ్డి, ఎం. భాస్కర్,నెహ్రూ, పి. వెంకన్న, ఈ.మదర్,బి.యాకయ్య,సుంకరి శ్రీను, నరేష్ రెడ్డి,లక్ష్మణ్, కృష్ణ ప్రసాద్, బొమ్మగాని శ్రీను సంతోష్,ప్రభుకుమార్,హన్మంత్, రాణి,శోభ, మంజుల,తదితరులు పాల్గొన్నారు.





# వరద నష్టంపై ఆరా తీసిన "సెంట్రల్ టీమ్"

● రావిరాల,ఆలేరు,గ్రామాల వరద తాకిడి నష్టాలపై ఆరా..





**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 4:** గత నాలుగు నెలల క్రితం తుఫాన్ తాకిడికి తీవ్రంగా నష్టపోయిన గ్రామాలను సెంట్రల్ కమిటీ టీం నష్టం పై అంచనా వేయడానికి సందర్శించి ఆరా బుధవారంనెల్లికుదురు మండలంలోని రావిరాల, ఆలేరు గ్రామాలు తుఫాన్ తాకిడికి తీవ్రంగా నష్టపోయిన విషయం విధితమే,సెంట్రల్ టీం సభ్యులు ప్రదీప్,కుశాగ్రి నేతృత్వంలో తూఫాన్ వరద బాధితులకు కల్గిన నష్టంపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముఖ్యంగా నీటిపారుదల,పంటనష్టం,రోడ్లు గృహాలు, కూలిపోయిన వాటిపై నష్టాలను అంచనా వేసి,పరిశీలించారు.రావిరాల పెద్దచేరు,ఆలేరు,కట్టలు తెగి పోయి పంటనష్టం పై క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.సెంట్రల్ టీం వేంట మండల ప్రత్యేక అధికారి జినుకు మరియన్న, తొర్రూరు ఆర్డీఓ జి .గణేష్,తహసిల్దార్ కోడిచింతల రాజు మండల వ్యవసాయ అధికారి యాస్మిన్.ఇతర మండల అధికార్లు,గ్రామస్తులు రాస వెంకట్ రెడ్డి,గోరంట్ల రవీందర్ యాలాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఆధునిక బస్టాండ్..!


● ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశాల మేరకు ....



**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో డిసెంబర్ 4:** మధిర సిగలో మరో అభివృద్ధి పని చేరనుంది. నాలుగు దశాబ్దాల క్రితం పట్టణంలో నిర్మితమైన ఆర్టీసీ బస్టాండ్ స్థానంలో ఆధునిక హంగులతో నూతన భవనం ఏర్పాటుకు నిర్ణయించారు. 'మధిర సుందరీకరణ'లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్టీసీ ఇంజినీరింగ్ అధికారులు ఇందుకు సంబంధించిన దస్త్రాన్ని వడివడిగా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లారు. రూ.10 కోట్లతో ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి పంపారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న మధిర వ్యవసాయ, వాణిజ్య, వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇరు రాష్ట్రాల ప్రజలు దీని మీదుగానే రాకపోకలు సాగిస్తుంటారు. కోవిడ్ అనంతర కాలంలో ఆర్టీసీ ప్రయాణాలు పెరిగాయి. ఈ క్రమంలో పట్టణంలో ఉన్న బస్టాండ్ పూర్తి స్థాయిలో అవసరాలను తీర్చలేకపోతుంది.వర్షాకాలంలో ఆవరణ చుట్టూ నీరు నిలుస్తుండటంతో లోనికి వెళ్లాలంటే పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. శౌచాలయం నుంచి వచ్చే మురుగు దుర్గంధాన్ని వెదజల్లుతోంది. కేవలం నాలుగు ప్లాట్ఫాంలు మాత్రమే ఉండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఈ క్రమంలో 2.5 ఎకరాల విస్తీర్ణం ఉన్న ప్రాంగణంలో అధునాతన సౌకర్యాలతో బస్టాండ్ ఏర్పాటైతే ఇబ్బందులు తొలగుతాయని స్థానికులు అంటున్నారు. **మొగ్గ తొడిగిందిలా..** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది నెలల్లోనే మధిరలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, అభ్యుదయ వాదులు, ప్రముఖులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'మధిర సుందరీకరణ' సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఇందులో భాగంగా స్థానికులు బస్టాండ్ ఇబ్బందులను లేవనెత్తారు. ఖాళీగా ఉన్న ఆర్టీసీ స్థలం సద్వినియోగానికి మాల్, షాపింగ్ కాంప్లెక్సు ఏర్పాటుచేస్తే మేలని అభిప్రాయపడ్డారు. **ప్రతిపాదనలు ఇలా..** గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు: రూ.4.33 కోట్లుప్రహరీ: రూ.12.24 లక్షలు గ్రౌండ్ మొత్తం గ్రావెల్తో నింపి ఎత్తు పెంచేందుకు: రూ.18.55 లక్షలుసీసీ రోడ్డు: రూ.1.01 కోట్లునీటిసరఫరా, శానిటరీ, ఇతర సౌకర్యాలు: 5. 32.49విద్యుదీకరణ: రూ.43.33 లక్షలు సెప్టిక్ ట్యాంక్: రూ.8 లక్షలుతాత్కాలిక బస్ స్టేషన్ ఏర్పాటు: రూ.10 లక్షలుప్రస్తుత సముదాయం తొలగించేందుకు రూ.15 లక్షలు ఆర్వో ప్లాంటు: రూ.5 లక్షలుహెక్టా ట్రాన్స్ఫార్మర్: రూ.30 లక్షలు.'మధిర ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి రూ.10 కోట్లతో ప్రణాళికలు తయారుచేసి పంపాం. నిధులు మంజూరు కాగానే టెండర్లు పిలిచి గుత్తేదారును ఎంపిక చేసి పనులు ప్రారంభిస్తాం అని ఆర్టీసీ డీఈ- సుదర్శన్ తెలిపారు.ం

# ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం





**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పొల్ గ్రామంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గంగపూరి రాజేశ్వరి - చంద్రమౌళి గౌడ్ ఇంటి ఆవరణంలో అయ్యప్ప స్వాములు పడిపూజ కార్యక్రమం,స్వామియే శరణం అయ్యప్ప అంటూ మార్మోగడం జరిగింది. కార్తీకమాస వేల అయ్యప్ప దీక్ష,మాల ధారణ 41 రోజులపాటు కొనసాగించేటువంటి క్రమంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని చిన్న కోర్పోల్ గ్రామంలోని తన ఇంటి వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. కన్య స్వాములు, మిగతా గ్రామ పరిధిలోని అయ్యప్ప స్వాములు అందరి పరిధిలో గురుస్వామి పులి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. అయ్యప్ప స్వామి యొక్క ఆశీస్సు లు గ్రామ, ప్రజలకు, తమ ఇంటిలోని భార్య పిల్లలకు,భక్తులకు అష్ట ఐశ్వర్యాలతో ఆయురా రోగ్యాలతో ఉండేవిధంగా భక్తిశ్రద్ధలతో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గురుస్వామి పులి శ్రీనివాసు, మాజీ ఉపసర్పంచ్ ఆత్మకూరు శ్రీనివాసు స్వామి, సుధాకర్ స్వామి, బానోతు రవి స్వామి,గంగపురి వెంకన్న స్వామి,గంగపురి రజిత - రాము స్వామి, గంగపురి వరుణ్ సందేశ్, వెన్నెల, వండ్లకొండ తన్విత్ గౌడ్, బొడ్డుపల్లి శ్రీకృష్ణ స్వాము లు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షునిగా రాజు



**తొలి అక్షరం/చిన్న గూడూర్ డిసెంబర్ 4:** చిన్న గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా దాసరి రాజు ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఆగస్టు నెలలో జరిగిన ఆన్లైన్ ఓటింగ్ లో దాసరి రాజు ముదిరాజ్ విజయం సాధించారు. 12 మంది అభ్యర్థులు పోటీ పడగా అందరి మీద 37 ఓట్ల ఆదిక్యంతో విజయం సాధించారు. మొత్తం రాజు కు పోలిన ఓట్లు 247. రాజు మాట్లాడుతూ నా నామినేషన్ నాటి నుంచి నేటి వరకు అన్ని విధానాల సహాయం చేసిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు రావుల రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునీగంటి కమలాకర్, యువ నాయకులు రావుల ప్రమోద్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా ఎన్నికలకు నా వెంటే తిరిగి నాకు ఓటింగ్ చేయించిన యువ నాయకులకు, వెంటే తిరిగిన మిత్ర బృందాని కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# మండల కేంద్రంలో మూడో రోజు ధర్మ సమాజ్ పార్టీ నిరాహార రిలే దీక్ష






**తొలి అక్షరం/నర్సింహులపేట, డిసెంబర్04:** గత మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డా" విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నర్సింహులపేట మండల కేంద్రం లో కొమ్ము ఎల్లయ్య మహారాజ్ అధ్యక్షతన మూడవ రోజు విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా యల్లయ్య మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి బడుగు బలహీన వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టి ప్రజలకు నాన్యమైన ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అనే అంశాలను తక్షణమే ప్రజలకు అందించాలని కోరారు. ఈ రిలే నిరాహారదీక్షకు మాదిగ జాగృతి సంఘం ఎంజెస్ మండల నాయకులు సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీకాంత్ మహారాజ్, జిల్లా నాయకులు రాంపాక సుధాకర్ మహారాజ్, కేసముద్రం మండల అధ్యక్షుడు కొమ్ము రామకృష్ణ మహారాజ్, పడమటిగూడెం గ్రామ అధ్యక్షుడు రాజేష్ మహరాజ్, ధర్మరపు కర్నాకర్ మహరాజ్, శ్రీను, రవి, సైదులు, లక్ష్మినారాయణ, యాకన్న, వెంకన్న, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి నాయకుల వినతి

**తొలి అక్షరం/బయ్యారం,డిసెంబర్4:** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణం, గిరిజన భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని 20 గుంటలను కేటాయించాలని సేవాలాల్ సేన సంఘం ఆధ్వర్యంలో బుధవారం బయ్యారం మండల తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఉద్యోగసేన రాష్ట్ర నాయకులు అజ్మీర సునీల్ నాయక్,సేవాలాల్ సేన మండల మాజీ అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్న నాయక్, జిల్లా నాయకుడు రమేష్ నాయక్, మండల నాయకులు రామచంద్రాపురం మాజీ ఎంపీటీసీ మంగీలాల్ నాయక్, రేవంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి..

● ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినతి...

**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 4:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే వినతి పత్రంఅందజేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్ని గౌడ సంఘాలు కలుపుకొని, బహుజన విప్లవ వీరుడు, గౌడ సంఘాలకు స్ఫూర్తి దాత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ట స్థల సేకరణ అనుమతి ఇప్పించుట గురించి స్థానిక శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్, స్థానిక ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, మున్సిపల్ సీపీఎం ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య, సీపీఐ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి, మరియు మున్సిపల్ కమీషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ లను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. మహబూబాబాద్ పట్టణంలో గల కురవి గేట్ నందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ, స్థల సేకరణ గూర్చి అందరికీ ప్రజా ప్రతినిధులందరికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జేరిపోతుల వెంకన్న గౌడ్ ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ సమ్మెట వెంకన్న గౌడ్, గౌడ జన



హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న గౌడ్, గీతా పనివారల సంఘం అధ్యక్షులు నక్క నాగార్జున గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్, జర్నలిస్టు ఈరగాని బిక్షపతి గౌడ్, కో కన్వీనర్ గాడిపెల్లి శ్రీహరి గౌడ్, గౌడ సంఘాల గౌరవాధ్యక్షులు బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, ముత్యం వెంకన్న గౌడ్, బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్, గాడిపెల్లి శేఖర్ గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, లింగాల వీరభద్రం గౌడ్, తండ సందీప్ గౌడ్, బుడిగే భద్రసేన గౌడ్, గడ్డం సమ్మయ్య గౌడ్, కుంభం యాదగిరి గౌడ్, జేరిపోతుల గణేష్ గౌడ్, గడ్డం విజయ్ గౌడ్, ఉమ్మగాని మధు గౌడ్, మడత వెంకన్న గౌడ్, చిత్తలూరు ఉపేందర్





గౌడ్, నలమాస రవి గౌడ్ , గడ్డం సమ్మయ్య గౌడ్, శామకూరి కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశలపై ఎందుకు వివక్ష..?

**- పెండింగ్ బిల్లులపై కలెక్టర్ రెట్ వద్ద ఆశాల ధర్నా..**






**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 4:** ఆశా వర్కర్లతో పని చేయించుకుంటూ, వారికి రావలసిన పెండింగ్ బిల్లుల సాధనకై కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆశలు ధర్నా నిర్వహించారు, బుధవారం సిఐటియు మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశలు మాట్లాడుతూ గత సర్వే బకాయి డబ్బులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు డబ్బులు చెల్లించడం లేదని ప్రతి ఆశకు 9900 పారితోష్యాలు చెల్లించి అదే పనులు చేయించుకోవాలని చూస్తున్నదని విమర్శించారు రెండు సంవత్సరాలుగా లెప్రసీ సర్వేలు పల్స్ పోలియో చేయించి నేటికి డబ్బులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అధికారులు డబ్బులు పంపామని చెప్పుతున్న జిల్లా అధికారులు మాత్రం డబ్బులు రాలేదని చెప్పుతూ రెండు సంవత్సరాలు డబ్బులు చెల్లించకపోవడం వలన ఆశలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు ప్రభుత్వం సర్వే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బకాయిలు చెల్లించి సర్వేలు చేయించాలని లేనియెడల సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమంలో ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొండ ఉపేందర్ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి కుమ్మరి కుంట్ల నాగన్న,ఆశలు సునీత కౌసల్య సుజాత శారద సావిత్రి భాగ్యలక్ష్మి వినోద సుల్తానా నాగలక్ష్మి రజిత వివిధ మండలానికి వచ్చిన ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కారు విఫలం

● దొరల పాలనలో పది ఏండ్లు ఇబ్బంది పడితే..మార్పు రావాలని కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఇప్పుడు పరిస్థితి మాత్రం దొంగల పాలనల: డా. గోగుల రాణాప్రతాప్ రెడ్డి

**తొలిఅక్షరం/నర్సంపేట, డిసెంబర్:** నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశానుసారం,బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సూచన మేరకు నర్సంపేట నియోజకవర్గ యాత్ర ప్రముఖ్ కట్ల రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై చార్జ్ షీట్ ను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు అలాగే ఎన్నికల ముందు ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు పేరిట నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని చెప్పారు కానీ ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదుఅని కాబట్టి ఇప్పటికైనా రాహుల్ గాంధీ,ఇందిరా గాంధీ, సోనియా గాంధీ,సంకర గాంధీ ఏ పేరు అయన పెట్టుకో కానీ ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చాలనివారు డిమాండ్ చేశారు అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో సపోటా మిర్చి పండించే ఏకైక ప్రాంతం నర్సంపేట నియోజకవర్గం అని ఈ ప్రాంతంలో గత 40 సంవత్సరాల నుండి క్రితం నుండే కానాపురం మండలం,అశోక్ నగర్, ప్రాంతంలో మిర్చి పరిశోధక కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముగ్గురు ఎమ్మెల్యేలు మారిన ఆ హామీ ఎప్పటి వరకు నెరవేరలేదని తెలియజేశారు.నర్సంపేట లో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వం జాతియ ఆరోగ్యమిషన్ ద్వారా 67 కోట్లపై చిలుకు నిధులను మంజూరు చేస్తే ఆ ప్రభుత్వం మెడికల్ కళాశాలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం మరియు ప్రస్తుత శాసనసభ్యులు విఫలమైనారు అని తెలియజేశారు.అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా కూడా ఇప్పటివరకు తెలంగాణ ఎలాంటి అభివృద్ధిని నోచుకోలేదని తెలియజేశారు.మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని ఓటు వేసి అధికారంలోకి తీసుకు వస్తే పరిపాలన చేయడంలో విఫలమై ఇప్పుడు కొత్తగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు అని తెలియజేశారు. నీళ్లు,నిధులు, నియామకాల,పేరుతో పోరాటాలు చేసి ఆత్మ బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ దొరల పాలనలో పది సంవత్సరాలు ఇబ్బంది పడిందని అందరూ ఆలోచించి మార్పు రావాలని కాంగ్రెస్ కు ఓటు వేస్తే ఇప్పుడు పరిస్థితి మాత్రం దొంగల పాలనల తయారైపోయింది అని ఎద్దేవా చేశారు.నర్సంపేటలో కొన్ని సంవత్సరంల నుండి వెనుకబడిన ప్రాంతాలు అయినటువంటి శాంతినగర్,లెనిన్ నగర్,ఇందిరమ్మ కాలనీ,పాత నర్సంపేట, తెలంగాణ కాలనీలు 11 సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు కనీసం వారి బాధలు చూసిన నాయకుడు లేదు ఇదేనా మార్పు రావడం అంటే అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినప్పటికీ కూడా ఇప్పటివరకు ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేదు.ఇదేనా ప్రజలు కోరుకున్న మార్పు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడం కోసం ఇచ్చిన రైతు భరోసా హామీని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే అమలు చేయాలని రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యువ సంకల్పం పేరిట ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని మహాలక్ష్మి పేరిట మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని చేయని యెడల ప్రజల






పక్షాన భారతీయ జనతా పార్టీ నిలబడి ప్రభుత్వాన్ని మెడలు వంచి నిలదీస్తామని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేటకాంటె స్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మరియు అజ్మీర శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, దళిత మోర్చా జిల్లా కో కన్వీనర్ కూనమల్ల పృధ్వీరాజ్,నియోజకవర్గ యాత్ర సహప్రముఖ్ తాడుక వినయ్, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్ మరియు బోడ బోల్యా నాయక్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డీ ప్రతాప్ రెడ్డి, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, చెన్నరావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోతు రాజు, జిల్లా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

● ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు ఇంజక్షన్ లేక ఇబ్బంది పడుతున్న ఏజెన్సీ ప్రాంత వాసులు ● ప్రాథమిక ఆరోగ్య కేంద్ర లో సంబంధిత అధికారులు తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి




**తొలి అక్షరం/బయ్యారం,డిసెంబర్4:** బయ్యారం మండలం గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు వివరణ కోరగా ల్యాబ్ టెక్నీషియన్ మరియు ఫార్మసిస్ట్ లేక ఇబ్బంది పడుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి గ్రామాల ప్రజలు హాస్పిటల్ కి వచ్చినటువంటి రోగులకు సరైన వైద్యం అందలేక ఇబ్బందులు పడుతున్నారు ఎందుకని అడగడంతో ఇంజక్షన్స్ టాబ్లెట్స్ సరఫరా చాలా లేట్ అవుతుంది కాబట్టి మేము వైద్యం చేయలేకపోతున్నామని సిబ్బంది అంటున్నారు కాబట్టి తక్షణమే ఈ ప్రాథమిక కేంద్రంలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులు భర్తీ చేయాలని అలాగే నలు మూల ప్రాంత ఆదివాసి గిరిజనులు దూరం నుండి వచ్చి ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ఎప్పటికప్పుడు రోగులకు సంబంధించినటువంటి మెడిసిన్స్ అలాగే రక్త పరీక్షలు యూరిన్ టెస్ట్ బ్లడ్ టెస్ట్ లాంటివి చేయుటకు చాలా ఇబ్బందికరంగా ఉంది కాబట్టి హెల్త్ డిపార్ట్మెంట్ సంబంధిత అధికారులు తక్షణమే మెడిసిన్స్ దానికి సంబంధించినవి అందజేయాలని ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నలు మూల ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు



# మారుతి సుజుకి షోరూంలో నూతన కారు ప్రారంభోత్సవం

● సుజుకి షోరూంలో ప్రారంభించినందుకు ఆనంద వ్యక్తం చేసిన ప్రాంతవాసులు

● హాజరైన సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి

**తొలి అక్షరం/బయ్యారం,డిసెంబర్4:** మండల కేంద్రంలో మారుతి సుజుకి షోరూం ఆధ్వర్యంలో నేడు నూతన కార్ల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ... ఆత్యాధునిక సదుపాయాలు,పరికరాలతో ఏజెన్సీ ప్రాంతంలో ఇలాంటి నూతన కార్ షోరూమ్ ప్రారంభం జరగడం నిజంగా హర్షించదగ్గ విషయమని వారన్నారు. నేటి సమాజంలో ప్రతి మానవుడు కారు కొనాలనే ఆశతో రేయింబవలు కష్టపడి తన సొంత కారు కలను నిజం చేసుకోవడం కోసం తాపత్రయపడతాడు అలాంటి వారికోసం అన్ని సదుపాయాలతో మధ్యతరగతి కుటుంబ సభ్యులకు అతి తక్కువ ధరలకు అనుగుణంగా విక్రయించాలని ఆలోచన ఏజెన్సీ ప్రాంతంలో శుభ పరిణామం వారన్నారు.ఈ షోరూం ప్రతి మధ్యతరగతి కుటుంబ కలను సహకారం చేయాలని షోరూం ప్రారంభించిన యాజమాన్యానికి సంస్థ ఉద్యోగస్తులకు,శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి, దూరం సుధాకర్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి,బానోత్ సుధాకర్ నాయక్, వినీత్, థామస్ తదితరులు పాల్గొన్నారు.




# నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏసీబీ దాడులు

● సీబీకి చిక్కిన మరో అధికారి

**తొలి అక్షరం/నిర్మల్, డిసెంబర్ 4:** ఉమ్మడి అదిలాబాద్ లో ఏసీబీ దాడులు ఉద్యోగులకు కామన్ అయిపోయింది. నిర్మల్ జిల్లా కేంద్రంలోనే ఎన్నో దాడులు జరిగినప్పటికీ ఏ ఒక్క ఉద్యోగి చలనం లేనట్టుగా ఉంది. వరుస దాడులు జరుగుతున్నప్పటికి ఉద్యోగులలో భయం లేకుండా పోయిందని మరొకసారి రుజువైంది. నిర్మల్ జిల్లాలో సరిగ్గా ఏడాది వ్యవధిలో ఏడు ఏసీబీ కేసులు నమోదైన విషయం మరువకముందే బుధవారం మరొక ఎనిమిదో కేసు నమోదు కావడం గమనార్హం.నిర్మల్ జిల్లా కేంద్రంలోని బైల్ బజార్ వద్ద గల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. రూ.7వేలు లంచం తీసుకుంటుండగా మార్కెట్ కమిటీ వ్యవసాయ శాఖ ఏడీ శ్రీనివాస్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. కొత్త లైసెన్స్ రెన్యువల్ కు పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా, ఏడు వేల రూపాయలకు బేరం కుదుర్చుకున్నారని, ఇవాళ రూ.7 వేలను కార్యాలయంలో ఏడీ శ్రీనివాస్ కు బాధితుడు వెంకట్ ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిర్మల్ జిల్లాలో ఏసీబీ అధికారుల వరుస దాడులతో అధికారుల గుండెల్లో దడ పుట్టిస్తుంది.

# పెద్దపల్లిలో ముందస్తు అరెస్టు

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 4:** సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్‌తో పాటు మరో 20 మందిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పెండింగ్ బిల్లులపై స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని తాజా మాజీ సర్పంచ్‌ల జేఏపీ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు మరో 15 మందిని అరెస్టు చేశారు. అలాగే బీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ కొయ్యాడ సతీశ్‌తో పాటు మరో 20 మంది విద్యార్థి నాయకులను పెద్దపల్లిలో అరెస్టు చేశారు. రామగుండంలో పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్టు చేశారు.